

నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే వెంకటేష్, కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ వెంకటరెడ్డి



రాంనగర్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు



ఇందిరాపార్కు చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్



త్యాగరాయ గానసభలో గానసభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి తదితరులు



ఎమ్మెల్సీ కవితను నగరంలోని ఆమె నివాసంలో కలిసిన బీఆర్ఎస్ నల్లకుంట మహిళా నేతలు



డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్, ప్రొ.లింబాద్రి





కార్మిక కమిషనరేట్‌లో ప్రసంగిస్తున్న కార్మికశాఖ రాష్ట్ర అదనపు కమిషనర్ డా.గంగాధర్



బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు





నగర కేంద్ర గ్రంథాలయ సంస్థలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న లైబ్రరీ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి పొట్లూరు పద్మజ

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని సోమవారం ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. అంబర్‌పేట, నల్లకుంట, రాంనగర్, కాచిగూడ, కవాడిగూడ, ముషీరాబాద్, గోల్నాక, బర్కత్‌పుర, చిక్కడపల్లి తదితర ప్రాంతాల్లో సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను, ఆయా పార్టీల జెండాలను ఎగురవేశారు. ఈ వేడుకల్లో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

- రాంనగర్/నల్లకుంట/అంబర్‌పేట/కవాడిగూడ/బర్కత్‌పుర/ ముషీరాబాద్/చిక్కడపల్లి/గోల్నాక, జూన్ 2 (ఆంధ్రజ్యోతి)

**కవాడిగూడ:** ట్యాంక్‌బండ్‌పై ఉన్న జలదృశ్యం వద్ద ఉన్న కొండా లక్ష్మణబాపూజీ విగ్రహం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆర్.కృష్ణయ్య, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళా భరణం కృష్ణమోహన్‌రావు, ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీసీ సంఘాల నేతలు గుజ్జ సత్యం, నీల వెంకటేష్, మాదేశీ రాజేందర్, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య



భోలక్‌పూర్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ రాష్ట్ర నాయకుడు నవీన్, శ్రీనివాస్‌రావు తదితరులు



ముషీరాబాద్ హజార్‌గల్లీలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సోమన్ తదితరులు



ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న సీఐ రాంబాబు, ఎస్ఐలు, సిబ్బంది



ముషీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి



రంగానగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు



రాంనగర్ చౌరస్తాలో అమరవీరులకు నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబుయాదవ్ తదితరులు



ఆప్ రాష్ట్ర కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురవేస్తున్న నాయకులు



గాంధీనగర్ డివిజన్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న టీజేఎస్ నాయకులు



రెడ్ బిల్డింగ్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ పద్మావతిడీపీరెడ్డి



గోమహాధర్నాలో మాట్లాడుతున్న సంఘాల నాయకులు

## గోరక్షణ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలి

**కవాడిగూడ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్రంలో జరుగుతున్న గోహత్యలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, గోరక్షణ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని యుగతులసి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొలిశెట్టి శివకుమార్ డిమాండ్ చేశారు. బక్రీద్‌పండగ సందర్భంగా ముస్లింలు వేలాది గోవులను నగరంలోని కబేళాలలకు తరలించారని ఆయన ఆరోపించారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో గోరక్షకుల, వివిధ గో సంఘాల ఆధ్వర్యంలో గో మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు కొలిశెట్టి శివకుమార్, అఖిలభారత గో సేవా సంఘంనేత బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోసంరక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ వాటి అమలులో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. బక్రీద్‌ను పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా వందలాది చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినప్పటికీ ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదుకాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గోసంరక్షకులు ఆకుల రామారావు కుప్ప శ్రీనివాస్, జేష్‌రాజ్, మురళి, జస్వంత్‌బాయిపటేల్, గంటా నాగేశ్వర్, వినోద్‌కుమార్, నర్సింహులుతో పాటు గో రక్షకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలుకింద పడి గుర్తు తెలియని మహిళ ఆత్మహత్య

**బర్కత్‌పుర, జూన్ 2 (ఆంధ్రజ్యోతి):** రైలుకింద పడి గుర్తుతెలియని మహిళ ఆత్మహత్యచేసుకుంది. కాచిగూడ రైల్వేపీఎస్ హెడ్‌కానిస్టేబుల్ ఎం.చిమ్న తెలిపిన వివరాల ప్రకారం... ఫలక్‌నుమా - ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల నడుమ కందిగల్ గేట్ సమీపంలో 55 ఏళ్ల గుర్తు తెలియని మహిళ ఆదివారం అర్ధరాత్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. ఆ మహిళ శరీరం రెండు ముక్కలైపోయింది. గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహం ఉంది. శరీర భాగాలను ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వట్టిపోతున్న ఓపెన్ జిమ్‌లు, ఆటపరికరాలు



చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని ఓ పార్కులో ఓపెన్ జిమ్

**చిక్కడపల్లి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి):** గాంధీనగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లు, ఆటపరికరాలు వట్టిపోతున్నాయి. ఏడాది క్రితం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ పీపుల్స్ పార్కులో, అశోక్‌నగర్‌లో ఓపెన్ జిమ్‌లను ప్రారంభించారు. అయితే ఈ ఓపెన్ జిమ్‌లను, ఆటపరికరాలను ఎవరూ పెద్దగా ఉపయోగించడంలేదు. ముఖ్యంగా పార్కులు ఎప్పుడు మూసి ఉంచుతారో ఎప్పుడు తెరుస్తారో తెలియక చాలా మంది పార్కులకు రావడమే మానేశారని తెలిసింది. ముఖ్యంగా పార్కులో కూర్చునేందుకు కూడా అవకాశం లేకుండా ఎప్పుడు చూసినా పార్కులకు తాళాలే కనిపిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో పార్కులో చాలా మంది పోటీపరీక్షల అభ్యర్థులు కూర్చుని చదువుకునేవారు. కానీ కొంతకాలంగా పార్కులోకి ఎవరినీ రానివ్వడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాయంత్రం మాత్రం కొంత రద్దీ కనిపిస్తోంది. అయితే ఉదయం నుంచి సాయంత్రం వరకు పార్కులను మూసి ఉంచుతున్నారని పలువురు సందర్శకులు తెలిపారు. దీంతో ఓపెన్‌జిమ్‌ను కూడా ఎవరూ ఉపయోగించడంలేదని అంటున్నారు. నిర్ణీతవేళల్లో పార్కును తెరిచిఉంచాలని కాలనీల కమిటీ సభ్యులను కోరుతున్నారు.



ముషీరాబాద్ యూపీహెచ్‌సీలో వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ మనోజ్ రెడ్డి

## సకాలంలో గుర్తిస్తే టీబీని నివారించొచ్చు

**ముషీరాబాద్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి):** టీబీని సకాలంలో గుర్తించి వైద్యం పొందితే నివారించవచ్చని ముషీరాబాద్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం (యూపీహెచ్‌సీ) వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి అన్నారు. సోమవారం ముషీరాబాద్ యూపీహెచ్‌సీలో టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సదస్సులో మనోజ్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ రోగులకు ఉచితంగా ప్రభావితమైన మందులు, వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రతన్‌లాల్ నాయక్, పీహెచ్ఎన్ ఫెల్సీస్, ఏఎన్ఎంలు విజయకుమారి, సునిత, పద్మలత, సంతోషిణి, అనూషా, రజిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.



బాగ్‌లింగంపల్లిలో హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రతినిధి బృందం

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

**రాంనగర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి):** బీపీ, షుగర్ ఉచిత వైద్య శిబిరం నిర్విఘ్నంగా నిర్వహించడం అభినందనీయమని యోగ క్షేమం వహామ్యహం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు వారణాసి కృష్ణమూర్తి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలో హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం (హైదరాబాద్ జిందాబాద్) ఆధ్వర్యంలో 104వ నెలలో 104వ ఉచిత వైద్య శిబిరంలో భాగంగా బీపీ, షుగర్ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఎఫ్ ప్రధానకార్యదర్శి కె.వీరయ్య, నాయకులు పి.శ్రీనివాసరావు, మోహన్‌నాయుడు, పి.నాగేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, అస్మిత, రాజమౌళి, సైదులు, సుకుమార్, గోపాల్, శ్రీనివాస్, శంకరయ్య, రాములు, రవీంద్రనాథ్, వసుంధర తదితరులు పాల్గొన్నారు.



టీపీసీసీ అడ్వయిజరీ కమిటీ సభ్యులుగా నియమితులైన మాజీ ఎంపీ వి.హనుమంతరావును సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రాష్ట్ర అభివృద్ధికి సీఎం కృషి : వీహెచ్

**రాంనగర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ ఎంపీ వి.హనుమంతరావు పిలుపునిచ్చారు. సోమవారం టీపీసీసీ అడ్వయిజరీ కమిటీ సభ్యుడిగా నియమితులైన హనుమంతరావును ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పాలకులు పదేళ్లల్లో అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, కార్యదర్శులు లక్‌పతి యాదగిరి గౌడ్, ఆఫ్సర్ యూసుఫ్ జాయి, నాయకులు శ్రీమంత్‌గిరి, వికాస్, నరేష్‌గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



నటీనటులతో అతిథులు

## పద్యనాటకోత్సవాలు ప్రారంభం

**చిక్కడపల్లి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి):** ఆరాధన సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం త్యాగరాయగానసభలో పద్యనాటకోత్సవాలు ప్రారంభమయ్యాయి. నాలుగు రోజులపాటు ఉత్సవాలు సాగుతాయి. తొలిరోజు కార్యక్రమంలో భాగంగా స్వామియే అయ్యప్ప నాటకాన్ని ప్రదర్శించారు. కులశేఖర్ రచించిన నాటకానికి సాల్వాచారి దర్శకత్వం వహించారు. బాబురాజు, వెంగమాంబ తదితరులు నటించారు. ఈ సందర్భంగా నటీనటులను సత్కరించిన ప్రముఖ కవి డా.ఎంకే.రాము మాట్లాడుతూ పద్యనాటకాలు ప్రపంచంలో ఒక్క తెలుగువారి సొత్తు అన్నారు. ఈ కార్యక్రమంలో యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, నాట్యగురువు నిర్మలాప్రభాకర్, సంస్థ వ్యవస్థాపకులు లోకం కృష్ణయ్య, బుర్రా సుబ్రహ్మణ్యం, రమణాచారి పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కాపాడాలి : టీజేఏసీ

**రాంనగర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి):** కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కాపాడి, తెలంగాణ ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు చేపట్టాలని తెలంగాణ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ కోచైర్మన్ ఉప్పు సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్మించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్వీర్యం చేస్తోందని ఆయన విమర్శించారు.

## టీడీపీ నాయకుడిని పరామర్శించిన నేతలు

**నల్లకుంట:** ఇటీవల అనారోగ్యానికి గురై సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్‌ను సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర నాయకులు భవానీ శ్రీను, రాంచందర్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లకుంట డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి



సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ అమృత

**నల్లకుంట, జూన్ 2 (ఆంధ్రజ్యోతి):** నల్లకుంట డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ యాకర.అమృత సూచించారు. సోమవారం డివిజన్‌లోని సంజయ్‌గాంధీ నగర్‌లో చేపడుతున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీలో ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మంత్రి జి.కిషన్ రెడ్డి, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సహకారంతో నల్లకుంట డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ నరేందర్, బీజేపీ నేతలు, కార్యకర్తలు, బస్తీవాసులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదు : టీడీపీ

**రాంనగర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం దాటినా తెలంగాణలోని పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబా పేర్కొన్నారు. సోమవారం పార్టీ నగర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీరు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆ మూడు పేద ప్రజలకు నేటికీ అందడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శులు నల్లెల కిషోర్, పి.బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.